ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉభయ సభల ఆమోదంతో విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు 2026ను మరింత పరిశీలన కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపారు.

2. టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో రాజకీయ, అధికారిక భాగస్వామ్యం ఎంతైనా ముఖ్యమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు.

3. ఆఫ్రికాతో భారత్ సంబంధాలు ఎప్పుడూ పరస్పర గౌరవం, విశ్వాసాలపైనే ఆధారపడి ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

4. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------------

**LS - FCRA**

ఉభయ సభల ఆమోదంతో విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు 2026ను మరింత పరిశీలన కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపారు. విదేశీ విరాళాల వినియోగాన్ని మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మార్చడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. లోక్‌సభలో విస్తృత సంప్రదింపుల కోసం ఉభయ సభల సభ్యులతో కూడిన జేపీసీకి ఈ బిల్లును సిఫారసు చేస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి స్పీకర్ నామినేట్ చేసిన 21 మంది సభ్యులు, రాజ్యసభ నుంచి ఛైర్మన్ నామినేట్ చేసిన 10 మంది సభ్యులు ఉంటారు. ఈ కమిటీ తన నివేదికను శీతాకాల

సమావేశాల మొదటి వారపు చివరి రోజులోగా సభకు సమర్పిస్తుంది.

**NSD**

-------------------------

**NADDA-TB PARLIAMENTARIANS**

టీబీ ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో రాజకీయ, అధికారిక భాగస్వామ్యం ఎంతైనా ముఖ్యమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా చెప్పారు. జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులతో మంత్రి నిన్న సమావేశమయ్యారు. టీబీ నిర్మూలన వ్యూహంలో వినూత్నంగా కేసులను గుర్తించే పద్ధతులు, ముందస్తు రోగ నిర్ధారణ, ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు తమ నియోజకవర్గాల్లో జిల్లా కలెక్టర్లు, ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసుకుంటూ, టీబీ సేవల లభ్యతను, నాణ్యతను సమీక్షించాలని, ముందస్తు రోగ నిర్ధారణ, చికిత్సకు మద్దతుగా చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. టీబీ నిర్మూలన కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక స్థిరమైన ప్రజా ఉద్యమంగా మారేందుకు ప్రజల భాగస్వామ్యం, సామాజిక చైతన్యం అవసరమని చెప్పారు. ఇటీవల ముగిసిన '100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్' పురోగతిని కూడా ఈ సమావేశంలో సమీక్షించారు.

**NSD**

-------------------------

**SRIJAN-TEXTILES**

చేనేత రంగంలోని మహిళలను అభినందించడానికి, దేశ వస్త్ర వారసత్వానికి వారి స్ఫూర్తిదాయక సేవలను గుర్తించడానికి కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో **ఒక** ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 6 చేనేత క్లస్టర్ల నుంచి వంద మందికి పైగా మహిళా నేత కార్మికులు ఈ సమావేశంలో పాల్గొని.. చేనేత సంప్రదాయాలను పరిరక్షించడంలో వారి సృజనాత్మకత, పాత్ర తాలూకు కథనాలను పంచుకుంటారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**SHAH - GRAMIN GYAN SETU**

'గ్రామీణ జ్ఞాన్ సేతు యాప్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. గుజరాత్ గాంధీనగర్ లోని గ్రంథాలయాలను అనుసంధానించడానికి ఈ యాప్‌ను అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... పిల్లల్లో చదవడం, నేర్చుకోవడం పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, ప్రతి గ్రామంలో, వీలైతే పాఠశాలల సమీపంలో ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయడమే దీని ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 63 గ్రామీణ గ్రంథాలయాలు ఏర్పాటయ్యాయని, ప్రస్తుతం 752 గ్రంథాలయాలు ఈ యాప్ ద్వారా అనుసంధానం చేయబడ్డాయని అమిత్ షా వెల్లడించారు. సుమారు 2 లక్షల 80 వేల పుస్తకాలను కలిగి ఉన్న నాలుగు గ్రంథాలయాలను ఈ గ్రామీణ గ్రంథాలయాలతో అనుసంధానించినట్లు తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు మరింత పెద్ద సంఖ్యలో పుస్తకాలను అందుబాటులోకి తెచ్చినట్లు హోంమంత్రి తెలిపారు. కుటుంబాలు, ముఖ్యంగా గృహిణులు తమ ఖాళీ సమయాన్ని జ్ఞానార్జనకు ఉపయోగించుకోవాలని, పిల్లలు చదువుకునేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు.

**NSD**

--------------------------

**GOYAL- TOR SIGNING**

ఆఫ్రికాతో భారత్ సంబంధాలు ఎప్పుడూ పరస్పర గౌరవం, విశ్వాసాలపైనే ఆధారపడి ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. న్యూఢిల్లీలో భారత్ - సౌత్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ ప్రాధాన్య వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ... ఈ నిష్పాక్షికమైన, సమతుల్యమైన ఒప్పందం భారత్, SACU దేశాల రెండింటికీ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. రాబోయే కొద్ది నెలల్లో ఈ ఒప్పందాలు ఖరారవుతాయని ఆయన

ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ద్వారా SACU దేశాలలో ఆరోగ్య సంరక్షణ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల వృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే, ఈ ఒప్పందం భారత్, SACU దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు.

**S/B – PIYUSH GOYAL**

**NSD**

--------------------------

**SAMBIT PATRA - PUNJAB PAPER LEAK**

బాబా ఫరీద్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ గత జులైలో నిర్వహించిన ఫార్మసీ ఆఫీసర్స్ నియామక పరీక్షలో జరిగిన పేపర్ లీక్ ఉదంతంపై పంజాబ్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర ఆరోపించారు. ఈ పరీక్షపై పంజాబ్, హర్యానా హైకోర్టు స్టే విధించిందని, పరీక్షను ముందుగా ఎందుకు ఆపలేదని, దీనిని మళ్లీ నిర్వహించాలా వద్దా అని ప్రశ్నిస్తూ కఠినమైన వ్యాఖ్యలు చేసిందని ఆయన తెలిపారు. పేపర్ లీక్ కాలేదని, కేవలం అవకతవకలు మాత్రమే జరిగాయని పంజాబ్ ప్రభుత్వం గతంలో చేసిన వాదనకు, ప్రస్తుత పరిణామాలకు పొంతన లేదని సంబిత్ పాత్ర పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు, అలాగే కాంగ్రెస్, ఆప్ పార్టీలవి ద్వంద్వ ప్రమాణాలని ఆరోపించారు.

**NSD**

--------------------------

**JAIPUR-SITHARAMAN-BRICS**

ప్రభుత్వ రంగ పెట్టుబడులు - ప్రైవేట్ పెట్టుబడులకు ఉత్ప్రేరకంగా పనిచేయాలి తప్ప, వాటికి ప్రత్యామ్నాయంగా మారకూడదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బ్రిక్స్ సభ్య దేశాలలో ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడంలో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ పాత్రపై జైపూర్‌లో జరిగిన సదస్సులో సీతారామన్ మాట్లాడుతూ... బ్రిక్స్ ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ వృద్ధికి ప్రధాన యంత్రాలలో ఒకటిగా ఉన్నాయని, అయితే ప్రైవేట్ మూలధనాన్ని

ఆకర్షించడంలో కూడా సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. మూలధనం అందుబాటులో ఉండేలా చూడటంతో పాటు, పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంపొందించడం, స్థిరత్వాన్ని కాపాడుకోవడం, అంచనా వేయదగిన, సుదీర్ఘకాల విధాన చట్రాన్ని అందించడం అంతే ముఖ్యమని ఆమె అన్నారు.

**NSD**

**--------------------------**

**IMD WEATHER**

ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కర్ణాటక, తూర్పు ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, కారైకల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, గోవా, రాజస్థాన్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 15వ తేదీ వరకు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, జమ్ము-కశ్మీర్, లద్దాఖ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD వెల్లడించింది.

**NSD**

**--------------------------**

**COMMONWEALTH FENCING**

నైజీరియాలోని లాగోస్‌లో జరుగుతున్న కామన్వెల్త్ ఛాంపియన్ షిప్ లో భారత ఫెన్సింగ్ జట్టు అద్భుత ప్రదర్శన చేసి 3 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్య పతకాన్ని సాధించింది. దీంతో భారత్ మొత్తం పతకాల సంఖ్య 29కి చేరింది. వీటిలో 8 స్వర్ణాలు, 7 రజతాలు, 14 కాంస్యాలు ఉన్నాయి. మహిళల 'ఫాయిల్' విభాగంలో కనగలక్ష్మి స్వర్ణం, జోయిస్ అషిత రజతం సాధించి

అగ్రస్థానాల్లో నిలిచారు. పురుషుల 'ఈపీ' విభాగంలో రాజేంద్రన్ శాంతిమోల్ షెర్జిన్ దేశానికి రెండో స్వర్ణ పతకాన్ని అందించారు. పురుషుల 'సాబ్రే' విభాగంలో సింగ్ కరణ్ సింగ్ మూడో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, ఇదే విభాగంలో కుమారేశన్ పద్మ గిషో నిధి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.

**NSD**

**-------------------------**

**SHUKLA MP-I 13.08.2026**
**LS - FCRA**

Both Houses of Parliament have given their approval to refer the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to the Joint Parliamentary Committee (JPC) for further scrutiny. The bill aims to further amend the Foreign Contribution (Regulation) Act, 2010. The objective of the Bill is to make the use of foreign contributions more transparent and accountable.

Minister of State for Home Nityanand Rai moved a motion in the Lok Sabha to refer the Bill to a JPC comprising members of both the Houses for wider consultations. The committee will consist of 21 members from the Lok Sabha, nominated by the Speaker, and 10 members from the Rajya Sabha, nominated by the Chairman. The Committee will submit its report to this House by the last day of the first week of the winter session.

The Rajya Sabha also approved the motion to nominate 10 members from its side to the Joint Committee for consideration of the FCRA Amendment Bill, 2026.

**DIPENDRA/ANAND/ANUPAM/MAIL/0451**

**SANJIO EP-I 12-08-2026**

**NADDA-TB PARLIAMENTARIANS**

Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda today interacted with Members of Parliament from Jharkhand and Odisha on the sidelines of the Monsoon Session of Parliament, as part of the Government’s continued engagement with parliamentarians to accelerate efforts towards a TB Mukt Bharat. Speaking on the occasion, Mr Nadda

emphasized the importance of sustained political and administrative engagement in achieving the goal of a TB Mukt Bharat. He highlighted innovative case-finding strategies, early diagnosis, patient-centric care and community participation as critical pillars of India’s accelerated TB elimination strategy. He called upon parliamentarians to play an active role in their constituencies by engaging with District Collectors and health facilities, reviewing the availability and quality of TB services, and supporting efforts for early diagnosis and treatment. He also stressed the need for continued public engagement and social mobilisation to ensure that TB elimination becomes a sustained Jan Andolan. The interaction reviewed progress under the recently concluded 100-Day TB Mukt Bharat Abhiyaan.

**<<<>>> PRIYA/2040**

**SANJIO EP-I 12.08.2026**

**GOYAL- TOR SIGNING**

Union Minister of Commerce and Industry Piyush Goyal today said that India's engagement with Africa has always remained standing with mutual respect and trust. The Minister said this while addressing the signing ceremony of Terms of Reference (TOR) for India - South African Customs Union (SACU) Preferential Trade Agreement in New Delhi. On the occasion Mr Goyal said that the fair and balanced agreement will bring immense benefits for both India and SACU nations. He expressed hope that the agreements will be finalised in the next few months. Mr Goyal said that with this agreement India will play an important role in the growth of sectors such as Healthcare and Information Technology of SACU countries. He also said that the agreement will strengthen and cement the relationship between India and SACU countries. Talking about the Free Trade Agreements (FTAs), He said that India has finalised nine FTAs in the last 5 years.

**Byte - Piyush Goyal (GNR Mail)**

The TOR were signed by Commerce Secretary Rajesh Agrawal and Executive Director, Ministry of International Relations and Trade of Namibia Ndiitah Nghipondoka-Robiati. They were signed in the presence of Mr

Goyal and Minister of State for Commerce and Industry Jitin Prasada.

**<><>SAMARTH/MAIL/PRIYA/2028**

**SHUKLA MP-I 13.08.2026**

**SRIJAN-TEXTILES**

Ministry of Textiles will organise 'Srijan: Voices from the Loom', a special gathering celebrating the women behind India's handlooms and recognising their inspiring journeys, voices and contributions to the weaving heritage of the country. The programme will be held in New Delhi today. Secretary of the Ministry of Textiles Neelam Shami Rao will attend the programme. The Ministry said that during the session over hundred women weavers from 6 handloom clusters will share their stories of Resilience, Creativity and Role in preserving India's Weaving Traditions. An anthology featuring the inspiring stories, journeys and voices of these women weavers will also be released on the occasion.

**CB/PRIYA/0429**

**SHUKLA MP-I**
**13.08.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has predicted the formation of a low-pressure area over the North Bay of Bengal, leading to extremely heavy rainfall expected in Odisha and Gangetic West Bengal today. Weather Department said that heavy rainfall conditions are also likely to prevail over Karnataka, East Uttar Pradesh, Gujarat, Tamil Nadu, Karaikal, Puducherry, Andaman and Nicobar Islands, Kerala, Goa and Rajasthan for the day. Similar weather conditions are expected over Madhya Pradesh, Chhattisgarh, Himachal Pradesh, Jharkhand, Jammu and Kashmir, Ladakh, Madhya Maharashtra, Uttarakhand and North Eastern parts of India till 15th of this month. According to IMD, Andhra Pradesh, Gangetic West Bengal, Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal are expected to witness thunderstorms, lightning and gusty winds during the next two days.

**CB/SAUMYA/PRIYA/0421**

**SHUKLA MP-I 13.08.2026**

**SHAH - GRAMIN GYAN SETU**

Union Home Minister Amit Shah launched the Gramin Gyan Setu app through video conferencing yesterday. The app has been developed to integrate libraries in the Gandhinagar Lok Sabha constituency of Gujarat.

Speaking on the occasion, Mr Shah said the app was launched on the birth anniversary of Padma Shri S R Ranganathan, observed as National Library Day. He said the objective is to establish a library in every village, preferably near schools, to encourage children to read and learn. Mr Shah said around 63 village libraries have already been established, while 7 hundred 52 libraries are now connected through the app. He said four libraries, together having around two lakh 80 thousand books, have been linked with the rural libraries. He said vans, arranged through his MP Local Area Development funds, will visit villages every fortnight to collect issued books and deliver books requested through the app.

The Home Minister said the initiative will provide children in villages access to a much larger collection of books. He emphasized the importance of reading and guidance from competent librarians in shaping young minds and developing responsible citizens. He also urged families, including housewives, to make productive use of their spare time by acquiring knowledge and encouraging children to study.

**CB/NITIKA/PRIYA/0400**

**SHUKLA MP-I 13.08.2026**

**SAMBIT PATRA - PUNJAB PAPER LEAK**

BJP spokesperson Sambit Patra has alleged that the Punjab government misled the public over the alleged paper leak in the Pharmacy Officers recruitment examination conducted by Baba Farid University of Health Sciences in July. Talking to the reporters, he said that the Punjab and Haryana High Court has stayed the examination and made stern observations, including questioning why the exam was not stopped earlier and whether it should be conducted afresh. Mr Patra said the development contradicts the Punjab government's earlier claim that there was no paper leak and that only irregularities had occurred. He accused the Aam Aadmi

Party government of misleading people and alleged that Congress and AAP have double standards.

**Byte - SAMBIT PATRA**

**CB/NITIKA/ANUPAM/0354**

**JAIPUR-SITHARAMAN-BRICS**

Union Finance Minister Nirmala Sitharaman has said that public capital should act as a catalyst for private investment, rather than a substitute for it. Addressing a seminar in Jaipur on the role of the New Development Bank in mobilising private capital in BRICS member countries, Mrs. Sitharaman said BRICS economies are among the major engines of global growth, but they also face challenges in attracting private capital.

She said that besides ensuring the availability of capital, it is equally important to build investor confidence, maintain stability and provide a predictable, long-term policy framework.

The Finance Minister highlighted the role of multilateral development banks in reducing investment risks, making projects more financially viable and strengthening investor confidence, thereby helping mobilise private capital on a larger scale.

Referring to India's experience, Mrs. Sitharaman said the Central Government has strengthened the country's infrastructure through sustained public capital expenditure and structural reforms.

New Development Bank President Dilma Rousseff also addressed the seminar. Earlier, Economic Affairs Secretary Anuradha Thakur said that increasing private capital participation is an important need in the current economic environment.

The seminar is being held as part of the BRICS Finance Ministers and Central Bank Governors' meeting in Jaipur under India's BRICS Chairship 2026, with the objective of strengthening cooperation on global economic and financial issues.

**COMMONWEALTH FENCING**

The Indian fencing team collected three gold, one silver, and one bronze medal across various senior individual events on the third day of the Commonwealth Championship at Lagos in Nigeria today.

Team India's stellar day three performance brought the nation's

overall combined medal count to an extraordinary 29 medals, comprising 8 Gold, 7 Silver, and 14 Bronze.

India established immediate dominance in the Senior Women's Foil category, securing a gold-silver victory. Kanaglakshmi captured the gold medal following a precise and controlled campaign, while teammate Joys Ashitha took silver to claim the top two spots on the podium ahead of England's Georgia Green and Emily Goodchild, who won Bronze.

The success continued in the Senior Men's Epee discipline, where Rajendran Shanthimol Sherjin put on a commanding display to secure country's second gold medal of the day. Sherjin outpointed South Africa's Kruger Pieter, who finished with silver, while Wales' Burkhardt Marc and South Africa's Losevsky Sergey shared the bronze medals.

In the Senior Men's Sabre event, Singh Karan Singh clinched India's third gold medal of the day with an outstanding final fight against Australia's Shim Yoongi, who took silver.

Teammate Kumaresan Padma Gisho Nidhi added to the medal haul by winning bronze alongside Nigeria's Akinyosoye Oluwafolayemi.